నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 20 మార్చి 2025 | పేజీలు 8

### మంత్రి పై అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తుల పై

# కేసులు నమోదు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః**

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గతంలో మంత్రిపై ఫేస్‌బుక్‌లో, సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టినందుకు మనస్థాపానికి గురైన మంత్రి టిజి.భరత్ అభిమాని లక్ష్మినగర్‌కు చెందిన జూటూరు రవికుమార్ మంగళవారం 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని,వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరంలోని బాపూజీ నగర్, జొహరాపురం ప్రాంతాలకు చెందిన రమేష్, హనీఫ్‌లపై కేసు నమోదు చేసి బుధవారం అదుపులోకి తీపుకున్నట్లు తెలిపారు.పోలీసులు ఇరువురిని స్టేషన్‌కు తరలించి విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

ఆరుగాలం కష్టించి పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర కూడా దొరక్కపోతే రైతన్న గుండె చెరువవుతుంది. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత రైతులు ప్రతి ఏటా ప్రకృతి శాపానికి గురువుతున్నారు. ఈ ఏడు మిర్చి రైతులు పతనమైన ధరలతో తీవ్రంగా నష్టపోతున్నారు. రైతన్న వెన్నుముక విరిగింది. రేయింబవళ్లు చేసిన కష్టానికి ఫలితం దక్కక కన్నీళ్లు కూడా కరవవుతున్నాయి. భూమి తల్లిని నమ్ముకున్న రైతన్న మరోమారు తీవ్రంగా నష్టపోయాడు. అప్పులపాలయ్యాడు. ఆదుకునే నాధుడు కనిపించక అయిన కాడికి పంటను తెగనమ్మేసుకుంటున్నాడు. మునుపెన్నడూ లేనంతగా మిర్చి ధరలు పతనమయ్యాయి. మూడు సంవత్సరాల క్రితం క్వింటాలు ధర రూ.80 వేలు ఉన్న మిర్చి ,నిరుడు రూ.40 వేలకు పడిపోగా,ఈ ఏడాది రూ.20లకు పతనమైంది. క్వింటాలు 30 నుండి 40వేల రూపాయల ధర పలికిన బ్యాడిన రకం మిర్చికి ఈ ఏడాది కేవలం 15 నుండి 19వేల రూపాయలు మాత్రమే దొరకుతోంది. ఇక, నిరుడు 18 నుండి 27వేల రూపాయలు పలికిన డీలక్స్ మిరప ఈ ఏడు 7 నుండి 8 వేల రూపాయల ధర మాత్రమే పలుకుతోంది. ఇంతలా మిర్చి ధరలు తీవ్రంగా పతనమైన పరిస్థితుల్లో రైతన్నలకు కనీస గిట్టుబాటు ధర కల్పించాల్సిన ప్రభుత్వం ఇంకా స్పందించడం లేదు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తున్నట్లు చెబుతున్న ప్రజాప్రతినిధులు ఆ పని ఎప్పుడు పూర్తవుతుందన్నది మాత్రం చెప్పే పరిస్థితుల్లో లేరు. దీంతో రైతన్నలు పతనమైన ధరలకే మిర్చి అమ్ముకుని కన్నీళ్లతో ఇంటికి వెళుతున్న దయనీయమైన పరిస్థితులు జిల్లా పశ్చిమ భాగంలో కనిపిస్తున్నాయి.

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :**

- రూ.7 నుండి 8 వేల రూపాయలకు పడిపోయిన డీలక్స్ మిర్చి ధరలు
- నిరుడు రూ.40వేలు పలికిన బ్యాడిగ ..ఈ ఏడు పలికింది రూ.20 వేలే
- దిగబడి తక్కువ..ధరా తక్కువే
- రైతన్నకు మిగిలింది కన్నీళ్లే
- కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత రైతులకు నష్టాలు మిగిల్చిన మిర్చి పంట



# పతనమైన మిర్చి ధరలు



### గద్దరాళ్ల మారెమ్మ దేవరకు

## జనజాతర

నలు దిక్కుల నుండి తరలి వచ్చిన భక్తులు



పూజలందుకుంటున్న అమ్మవారు



2లో

### రెండో రోజు ప్రశాంతంగా

## పది పరీక్షలు

- 219 మంది గైర్హాజరు
- రెండు పరీక్ష కేంద్రాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్



2లో

పది పరీక్షలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

### ఎన్‌టిఆర్ వైద్య సేవ పై

## సమీక్ష సమావేశం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** ఐవిఆర్ఎస్,ఎన్‌టిఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పిటల్ పలు అంశాలపై హెచ్‌ఓడిలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా మిగతా 2లో



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు

# పతనమైన మిర్చి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు జిల్లాలో ఈ ఏడాది మిర్చి సాగుబడి కూడా తగ్గింది. పంట దిగుబడులు తగ్గిపోయాయి. నిరుడు 59,758 హెక్టార్లలో మిర్చి సాగు చేస్తే ఈ ఏడు కేవలం 39,055 హెక్టార్లలో మాత్రమే మిరప పంట సాగు చేశారు రైతులు. జిల్లాలోని 26 మండలాల్లో మిర్చి పండిస్తున్నారు. ఆదోని మార్కెట్‌లో మిర్చి కొనుగోలు ఉన్నా అధిక ధర కోసం కర్నాటక లేదా గుంటూరు మిర్చి యార్డుకు రైతులు వెళుతుంటారు. ఈ ఏడాది అక్కడ కూడా కనీస గిట్టుబాటు దొరకడం లేదు. డీలక్స్ రకం మిర్చి పంట సాగుకు లక్ష రూపాయల నుండి 1,30,000 రూపాయల దాకా ఖర్చవుతోంది. అదే బ్యాడిగ రకానికి 50 నుండి 60 వేల రూపాయలు ఖర్చవుతుంది. బ్యాడిగ రకం ఎకరాకు 5 నుండి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే డీలక్స్ రకం దిగుబడి 25 నుండి 30 క్వింటాళ్ల వరకు వస్తుందని రైతులు అంటున్నారు. సాగునీటి వనరులున్న పొలాల్లో డీలక్స్ రకం మిర్చిని సాగు చేస్తుండగా, వర్షాధార నల్లరేగడి నేలల్లో బ్యాడిగ రకం మిర్చిని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత రైతులు సాగు చేస్తున్నారు.

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన కౌతాళం, ఆదోని, హొళగుంద, పెద్దకడుబూరు, హాలహర్వి, ఎమ్మిగనూరు, నందవరం, చిప్పగిరి, ఆలూరు, సి.బెళగల్, దేవనకొండ, గోనెగండ్ల, కోసిగి, ఆస్పరి, పత్తికొండ, కర్నూలు గ్రామీణ, కృష్ణగిరి, తుగ్గలి, గూడూరు, మద్దికెర తూర్పు, కోడుమూరు, కల్లూరు, వెల్దుర్తి, ఓర్వకల్లు మండలాల్లో రైతులు మిర్చి సాగు చేశారు. మిర్చి సాగు చేసిన రైతులంద రూ ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారు. మరి మిర్చి సాగు చేసిన రైతన్నను ప్రభుత్వం ఆదుకునేందుకు అడుగు ముందుకు వేస్తుందా? లేదా చూడాలి.




**మిరపకు ఇలాంటి ధర ఉంటే ఇక రైతుకు కష్టమే .. నరసింహులు, పెద్దకడబూరు మండలం , హనుమాపురం గ్రామ రైతు :** మొత్తం మూడు ఎకరాలలో.. ఒకటిన్నర ఎకరంలో తేజ రకం పంట వేశాను. ఇప్పటిదాకా 17 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. బుధవారం ఆదోని మార్కెట్ కు అమ్మడానికి వచ్చాను. క్వింటం రూ. 9400 ధర పలికింది. మరో ఒకటిన్నర ఎకరంలో డీలక్స్ రకం పంట వేశాను. 25 క్వింటాల దిగుబడి వచ్చింది. ఇది ఇప్పటికే కర్ణాటక రాష్ట్రం బ్యాడిగకు వెళ్లి అమ్మేశాను. రూ. 11 వేల నుంచి 12 వేలు దాకా ధర పలికింది. ఇప్పుడున్న పరిస్థితులలో పంట పెట్టుబడికి కూడా వచ్చే పరిస్థితిలేదు. ఇలా అయితే రైతుకు ఇక గడ్డుకాలమే..



**అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడంలేదు..వరపుత్ర ఆదోని మండలం, చిన్నవారివాణం గ్రామం రైతు :** రెండు ఎకరాలలో డీలక్స్ రకం మిరప పంట సాగు చేశాను. 13 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. బుధవారం ఆదోని మార్కెట్ లో మిరప ధర రూ. 7069 మాత్రమే పలికింది. పంటకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు.



**నష్టపోయాము.. ప్రభుత్వమే ఆదుకోవాలి.. రమేష్, ఆదోని మండలం, బదినేహాల్ గ్రామం రైతు ఆవేదన :** ఎకరన్నర పొలంలో డబ్బి బ్యాడిగ రకం మిరప పంట వేశాను. 12 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. ఇవాళ అమ్ముకోవడానికి ఆదోని వ్యవసాయ మార్కెట్‌కు వచ్చాను. మిరప క్వింటం రూ. 2039 ధర పలికింది. పెట్టుబడికి తెచ్చిన అప్పులు ఎలా కట్టుకోవాలో, ఎలా బతకాలో తెలియడంలేదు. ఈసారి నిండా మునిగాము. ప్రభుత్వమే ఆదుకోవాలి.

# గద్దరాళ్ల మారెమ్మ దేవరకు జన జాతర



**దేవనకొండ,మేజర్ న్యూస్ :** మూడేళ్లకోసారి జరిగే గద్దరాళ్ల మారెమ్మ దేవర బుధవారం మండల పరిధిలోని గద్దరాళ్ల గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్నాటక,తమిళనాడు,మహారాష్ట్రతో పాటు నలు దిక్కుల నుండి తరలి వచ్చిన లక్షలాది మంది మారెమ్మ భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తాదులు తరలి రావడంతో మండుటెండలో మారెమ్మ దేవరకు జన జాతరను తలపించింది. భగ భగ మండే మండుటెండను సైతం లెక్కచేయని భక్తాదులు మారెమ్మ దేవత దర్శనం కొరకు పోటెత్తారు. ముందుగా బుధవారం అర్ధరాత్రి అమ్మవారికి గ్రామస్తులు వారి ఆనవాయితీలో భాగంగా అమ్మవారిని అలంకరించి పూజలు ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన భారీ పోతును గ్రామ పుర వీధుల గూండా ఊరేగింపుగా చేపట్టి దేవాలయం ముందు బలిచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆయా ప్రాంతాల నుండి తరలి వచ్చిన భ క్తులు ఇటు దేవనకొండ అటు పల్లెదొడ్డి గ్రామాల సమీపం వరకు గుడారాలు ఏర్పాటు చేసుకొని మొక్కుబడిగా తీసుకువచ్చిన తమ జీవాలను అమ్మవారికి బలిచ్చారు. అనంతరం పంచభక్ష పరమాణ్యాలతో బోణాలతో వచ్చి నైవేధ్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**బోణాలు,గద్ద కోసం ఆత్రుతగా చూసిన భక్తులు :** మారెమ్మ దేవత పుట్టినిల్లుగా చెప్పుకునే పల్లెదొడ్డి బోణాలు అమ్మవారికి అత్యంత ప్రీతి దాయకమైనవిగా చెపుకుంటారు. ఇందులో బాగంగా పల్లెదొడ్డి బోణాలు సాయంత్రం సమయంలో మూకుమ్మడిగా వచ్చి అమ్మవారికి నైవేధ్యాన్ని సమర్పించుకున్నారు. ఈ సమయంలో అమ్మవారు దేవాలయం వెనుక బాగంలో ఉన్నటువంటి భారీ కొండ రాయిపై గద్ద రూపంలో కూర్చొని బోణాలను తిలకిస్తోందని భక్తాదులు నమ్మకం. దీంతో తరలి వచ్చిన భక్తాదులు ఆ సమయంలో దేవాలయం సమీపంలోకి చేరుకొని ఆత్రుతగా చూశారు. అయితే గద్ద రూపంలో అమ్మవారు అందరికీ కనిపించదని కొందరికి మాత్రమే కనిపిస్తోందని ప్రజల నమ్మకం.

**యదేచ్ఛగా అక్రమ మద్యం :**

మారెమ్మ దేవర సందర్భంగా దేవనకొండతో పాటు మండలంలోని పల్లెదొడ్డి,గద్దరాళ్ల, కరివేముల,కె వెంకటాపురం,నల్లచెలిమిల, కుంకనూరు తదితర గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ అక్రమ మద్యం యధేచ్ఛగా విక్రయం జరిగింది. అటు అబ్కారీ శాఖ ఇటు స్థానిక పోలీసులు ఆధ్వర్యంలోనే ఈ అక్రమ మద్యం వ్యాపారం భహిరంగంగా జరిగిందని పలువురు విమర్శిస్తున్నారు.

# రెండోరోజు ప్రశాంతంగా పది పరీక్షలు



**కర్నూలు ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రెండోరోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 31535మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 31316మంది హాజరయ్యారు. 219మంది విద్యార్థి, విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష రెండు పరీక్ష కేంద్రాలను,జిల్లా అబ్జర్వర్ 6 పరీక్ష కేంద్రాలను,జిల్లా విద్యా శాఖాధికారి ఐదు కేంద్రాలను పర్యవేక్షించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు 41పరీక్షా కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 34పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్ తెలిపారు.

**దూర విద్యలో 88మంది గైర్హాజరు :** కర్నూలు జిల్లా నుండి దూరవిద్య ద్వారా మొత్తం 809మంది విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 721మంది పరీక్షకు హాజరు కాగా 88మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు సంబంధించి మొత్తం 20పరీక్షా కేంద్రాలకు గాను కర్నూలు 20మంది సిట్టింగ్ స్క్వాడ్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్లు 5 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీసు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి పేర్కొన్నారు.

# ఎన్‌టిఆర్ వైద్య సేవపై సమీక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్‌టిఆర్ వైద్యసేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్‌గా జరిగేటట్టు చూసుకోవాలని సంబంధిత హెచ్‌ఓడిలకు ఆదేశించారు. ప్రతి విభాగపు ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా ఉండి రెగ్యులర్‌గా ఓపి,ఐపి,డిశ్చార్జ్ డేటాను ఈ హాస్పిటల్‌లో అప్‌లోడ్ చేయడానికి హౌస్ సర్జన్స్, పీజీలు, నర్సింగ్ సిబ్బంది సేవలను వినియో గించుకొనేలా చూసుకోవాలని అలాగే ప్రతిరోజు ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్,మానిటరింగ్ చేయాలని వారికి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీరాములు,డా సీతారామయ్య, కెఎంసి వైస్ ప్రిన్సిపల్ డా రేణుకదేవి, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు,అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం,హెచ్‌ఓడిలు డా శ్రీనివాసులు,డా లక్ష్మీభాయి,డా మాధవి శ్యామల, అడ్మినిస్ట్రేటర్స్ డా శివబాల నగాంజన్,డా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఫైళ్లపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు :** ఆసుపత్రికి సంబంధించిన ఫైళ్లపై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె. వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పరిపాలన సిబ్బందితో ఆసుపత్రి మరియు కళాశాలల వద్ద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నిధులు,మందులు, ఔషదాల సేకరణ, లాజిస్టిక్స్, శస్త్రచికిత్స,వైద్య పరికరాలు మరియు ఆసుపత్రికి అవసరమైన అన్ని వస్తువులు,సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన అన్ని ఒప్పందాలు ఏసిలు,లిఫ్టులు,ఎస్‌టిపి, నీటి సరఫరా,ఐటి హార్డ్‌వేర్ మరియు ఇతరులకు వార్షిక నిర్వహణ ఒప్పందాలు మరియు కళాశాల యొక్క సివిల్ మరియు ఎలక్ట్రికల్ నిర్వహణకు సంబం ధించిన ఫైళ్లను,సంబంధించిన వాటిపై సమీక్షించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఓ డా వెంకటేశ్వరరావు,అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం,ఏడి మల్లేశ్వరమ్మ, అనిల్ కుమార్‌రెడ్డి,ఏఓ శ్రీనివాసులు,అకౌంటెంట్లు లతీఫ్‌బెగ్,శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ స్టాంపులను అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవు..

సబ్ రిజిస్ట్రార్ అరుణ్ కుమార్..


సబ్ - రిజిస్ట్రార్ కార్యాలయం దృశ్యం

**ఆదోని మేజర్ న్యూస్ :** సబ్ –రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఈ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని సబ్ రిజిస్టర్ అరుణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పత్రికలతో మాట్లాడుతూ.. క్రయ విక్రయాల కోసం వస్తున్న ప్రజలకు ఇబ్బంది పెడుతూ అధిక ధరలకు స్టాంపులను విక్రయిస్తున్నట్లు పలు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఎవరైనా ఈ స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ స్టాంప్ వెండర్లు ఇలాంటి అవినీతికి పాల్పడితే వారి లైసెన్సులను సైతం రద్దు చేసేందుకు ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తానని అన్నారు. అంతేకాకుండా ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసేందుకు కూడా వెనకాడనని హెచ్చరించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎవరైనా నిర్ణీత ధర కంటే ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేస్తే వారిపై తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ స్టాంపులను తమ వద్ద ఉంచుకొని ఇవ్వకుండా ఎవరైనా వెండర్లు ఇబ్బంది పెట్టిన వారిని ఉపేక్షించనని హెచ్చరించారు. స్టాంపుల విక్రయాలపై సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. మంగళవారం జనసేన పార్టీ నేతలు చేసిన ఫిర్యాదుకు ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటివి మరోసారి పునరావతమైతే ఉపేక్షించేది లేదని తెలిపారు.

భూమా జగద్విఖ్యాత్ రెడ్డిని కలిసిన

# నూతన ఏజిపి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డిని ఆళ్లగడ్డ సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఏజీపీగా నూతనంగా నియమితులైన కమతం బాలగుర్రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటుఐదవ అదనపు జిల్లా కోర్టు పీపీ బత్తిన శివప్రసాదరావు, సీనియర్ న్యాయవాది శివరాం రెడ్డి, న్యాయవాదులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవ ఆపరేటర్ల సంతోషం..
# చంద్ర, పవన్, లోకేష్‌లకు పాలాభిషేకం


ఎన్ఎండి ఫిరోజ్‌ను సన్మానిస్తున్న మీ సేవ యాజమాన్యాలు


చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నారా లోకేష్‌కు పాలాభిషేకం చేస్తున్న మీ సేవ ఆపరేటర్లు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**గతంలో ప్రజలు ఎంతో సునాయాసంగా మీ సేవ ఆపరేటర్ల ద్వారా తమకు కావాల్సిన వాటిని దరఖాస్తుల ద్వారా వివిధ శాఖల నుంచి సులువుగా పత్రాలను పొందేవారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం మీ సేవకు అందజేసిన సర్వీసులను తొలగించడంతో ప్రజలు మీ సేవ ద్వారా తీసుకోవాల్సిన పత్రాలను కష్టతరం కావడమే కాకుండా మీ సేవ ఆపరేటర్లకు పూటగడవని పరిస్థితి ఏర్పడింది. ఐదేళ్ళ పాలనలో ప్రజలు, మీసేవ ఆపరేటర్లు ఎన్నో కష్టాలు పడ్డారు. అయితే ఎన్నికల ముందు మీ సేవ ఆపరేటర్లు నారా లోకేష్‌కు విన్నవించుకోవడంతో మా ప్రభుత్వం వచ్చిన తరువాత మీ సేవలను తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పిన హామీ నెరవేరడంతో బుధవారం మీ సేవ ఆపరేటర్లు సంతోషంతో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమిలోని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, నారా లోకేష్‌లకు పాలాభిషేకం చేసిన అనంతరం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మీ సేవ ఆపరేటర్లకు ఉన్న సర్వీసులను తొలగించడం మీ సేవ ఆపరేటర్లు నిరుద్యోగులుగా మిగిలిపోవడంతో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నంద్యాలలో మీ సేవ ఆపరేటర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని అప్పుడు హామీ ఇవ్వగా ఆ హామీని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే సేవలను పునరుద్ధరిస్తున్నట్లు నారా లోకేష్ చరెప్పడం జరిగిందన్నారు. మీ సేవ ఆపరేటర్లు రామసుబ్బయ్య, జీవీఎస్ కృష్ణమోహన్, చంద్రశేఖర్, బాషా, మనోహర్, షబ్బీర్, విజయ్, జగ న్మోహన్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాం సుందర్ లాల్, గోస్పాడు మనోహర్‌లు పాల్గొన్నారు.

# స్పందనలో ఇచ్చిన అర్జీలకు స్పందించని రెవెన్యూ అధికారులు

### - డోన్ ఆర్డీఓ నరసింహులుకు వినతిపత్రం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవా రం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అర్జీలకు స్థానిక రెవెన్యూ అధికారుల స్పందన కరువైందని రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి పి రూబెన్ అన్నారు.వారు మాట్లాడుతూ 27.1.2025 తేదీన స్మశాన వాటిక సర్వే చేసి సమస్య పరిష్కరించాలని స్పందన కార్యక్రమంలో స్మశానానికి సంబంధించిన నిర్వాహకులు తహశీల్దార్ ప్రకాష్ బాబుకు అర్జీ ఇచ్చి రెండు నెలలు ఐనప్పటికీ సమస్య పరిష్కరం కావడం లేదని అన్నారు. వీఆర్వో విజయలక్ష్మిని కలిసి మాట్లాడితే ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా వ్యంగంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమని అన్నారు. అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డిఓ నరసింహులుకు అధికారులు వ్యవహరిస్తున్న పనితీరుపై తెలిపి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డిఓ నరసింహులు మీ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి, తాసిల్దార్ ప్రకాష్ బాబుకు సమస్యకు పరిష్కారం సాధ్యమైనంత త్వరలో చేపట్టాలని ఆర్డిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల ఎరుషలేము ప్రార్థన మందిరం(చర్చి) దైవ సేవకులు కే .కుమార్, సంఘ పెద్దలు టీ జకరయ్య, జి వేణుగోపాల్, రూబెన్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల ద్రోహి సిఎం చంద్రబాబునాయుడు


గోడపత్రికలు విడుదల చేస్తున్న మాల సంఘాల జేఏసి నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాలల ద్రోహి అని మాల సంఘాల జేఏసి కన్వీనర్ యాట ఓబులేసు అన్నారు. బుధవారం నగరంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద హలో మాదిగ చలో తిరుపతి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో మాలలను అణిచివేతకు గురి చేయాలని చూస్తున్నాడన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 341 వర్గీకరణ చేయడానికి కుదరదని తెలుపుతుందన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్‌సి వర్గీకరణ చేసి తన పంతం సాధించుకోవాలని చూస్తే మాలల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాలలకి ప్రతి జిల్లాలోమాలలకు 10శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. పెరిగిన జనాభా దామాషా ప్రకారం 23శాతానికి రిజర్వేషన్ పెంచి మాలలకి ప్రతి జిల్లా వారిగా 15శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. 2011జనాబా లెక్కల ప్రకారం వర్గీకరణ చేస్తే మేము ఒప్పుకోమని మాలలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కాదూ కూడదని అసెంబ్లీలో తీర్మాణం చేస్తే చంద్రబాబుకు మాలలే తగిన బుద్ధి చెబుతారన్నారు. అలాగే హలో మాల చలో తిరుపతి మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల గౌరవ అధ్యక్షులు మాధవస్వామి,కో కన్వీనర్ నర్సప్ప, బేతంచెర్ల మద్దిలేటి,టౌన్ యూత్ లీడర్లు వెంకటేశ్వర్లు,మోహన్,వి శ్రీను, సీనియర్ లీడర్ పెద్ద ఆనంద్,జయరాముడు,చెన్నకేశవులు,వెంకటయ్య,మాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విండ్ పవర్ ఏర్పాటుకు రైతులు సహకరించాలి - ఆర్డీఓ



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండలంలో ఏకోరన్ సంస్థ ఆధ్వర్యంలో విండ్ పవర్ ఏర్పాటుకు రైతులు సహకరించాలని ఆర్డీవో నరసింహులు కోరారు. బుధవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రకాష్ బాబు ,ఏకోరన్ సంస్థ ప్రతినిధి వెంకటకృష్ణరావు ఆధ్వర్యంలో ఆర్ ఎస్ రం గాపురం, హెచ్ కొట్టాల, గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ బేతంచెర్ల, ఆర్ ఎస్ రంగాపురం, ఎం.పెండెకల్, గుటుపల్లె,ముద్దవరం,కొలుములపల్లె,రెవెన్యూ గ్రామాల పరిధిలోని 51గాలి మరలు (విండ్ పవర్) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విండ్ పవర్ ఏర్పాటు నిర్మాణానికి సంబంధించి రైతుల భూములకు ఎకరాకు ఏడాదికి ప్రభుత్వ నిబంధనల మేరకు రూ.31 వేలు లీజు చెల్లిస్తారని తెలిపారు.రైతులు సంస్థ ప్రతినిధులు అగ్రిమెంట్ ప్రకారం రైతుల అంగీకారంతో 30 సంవత్సరాలు లీజు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి రూ. 31 వేలుకు అదనంగా ఐదు శాతం కంపెనీ చెల్లిస్తుందని అన్నారు. రైతుల పొలాలతో పాటు రహదారులకు కూడా సెంట్ల ప్రకారం లీజు చెల్లిస్తారని తెలిపారు.ఆయా గ్రామాలకు చెందిన రైతుల సందేహాలను ఆర్డీఓ,సంస్థ ప్రతినిధులు నివృత్తి చేశారు. ఆయా గ్రామాల రైతులు విఆర్ఓ మధు ,విజయ లక్ష్మి పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకంలో అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

### – సాతనూరు, పెద్దభూంపల్లి మేటీలు తొలగింపు

**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనుల్లో అక్రమాలపై సస్పెండైన కోసిగి మండల మేటీలు కలెక్టర్‌కు ఫిర్యాదుచేయడం జరిగింది. ఫిర్యాదుతో కిందిస్థాయి అధికారులు విచారణ చేయగా సాతనూరు, పెద్దభూంపల్లి మేటీలను తొలగించడం జరిగింది. వైకాపా ప్రభుత్వంలో పనిచేస్తున్న 11మంది ఫీల్డ్‌అసిస్టెంట్‌లను అవినీతి అక్రమాలపై సస్పెండ్ చేయడం జరిగింది. ఆ సస్పెండైన ఆ గ్రామ ఫీల్డ్‌అసిస్టెంట్‌ల స్థానంలో తెలుగుదేశంపార్టీకి చెందిన మేటీలు విధులు కొనిసాగిస్తున్నారు. ఇప్పటివరకు ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆ గ్రామాలలో నియమించలేదు. అయితే మేటీలే ఉపాధిహామీ లాగిన్ తీసుకొని పనులు కూలీలకు కల్పిస్తున్నారు. ఈ పనుల్లో పెద్దభూంపల్లి గ్రామ మేటి అయిన హనుమంతరెడ్డిపై అలాగే సాతనూరు మేటిగా పనిచేస్తున్న చిర్తనకల్ రామిరెడ్డి అనే ఆ ఇద్దరి మేటీలపై సాతనూరు, పెద్దభూంపల్లి గ్రామాలలో ఉపాధిహామీ పథకంలో అవినీతికి పాల్పడుతున్నట్లు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. అధికారుల విచారణలో అక్రమాలు బయట పడడంతో ఎంపిడిఓ వెంకటేశ్వర్లు పెద్దభూంపల్లి హనుమంతరెడ్డి, సాతనూరు రామిరెడ్డి అనే మేటీలను తొలగించనట్లు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మేటీలుగా ఎక్కి నెలలు గడవకముందే ఇష్టానుసారంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా.. పై అధికారులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సస్పెండైన ఫీల్డ్‌అసిస్టెంట్లు ఆరోపిస్తున్నారు. ఈ అవినీతి అక్రమాల్లో సిబ్బంది చేతివాటం కూడా ఉండడంతోనే రెచ్చిపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూలీలకు న్యాయం చేయాలని అవినీతి అక్రమాలు అరికట్టాలని సస్పెండైన ఫీల్డ్‌అసిస్టెంట్లు కోరారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై మల్లికార్జున రెడ్డి


మాట్లాడుతున్న ఎస్సై మల్లికార్జున రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోవెలకుంట్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి సూచించారు. బుధవారం కోవెలకుంట్లలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో మెలగాలని సూచించారు. అమ్మాయిల పట్ల ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏమైనా సమస్యలుంటే కళాశాల ప్రిన్సిపల్ గానీ పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు. పలు చట్టాలపై ఎస్సైతో పాటు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీఓ గోపీకృష్ణ


ఎంపీడీఓ గోపీకృష్ణ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసే ప్రత్యేక ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ గోపీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న తరిగోపుల, 21న తంగడంచ, మండ్లెం, జూపాడుబంగ్లా-2, 22న జూపాడుబంగ్లా-2, భాస్కరాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసే ఆధార్ కేంద్రాలలో తల్లిదండ్రులు వారి పిల్లల ఆధార్ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ఉచిత కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకోండి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** పేద మహిళల స్వయం ఉపాధికై ఉచిత కుట్టు మిషన్ల పంపిణీతో పాటు శిక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 సంవత్సరానికి గాను 60 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 3000 చొప్పున దాదాపు లక్ష కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయనుందన్నారు. ఈ పథకానికి మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థిర నివాసం, సరైన ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం, ఉండాలని తెలిపారు. వయస్సు 20 నుంచి 40 సంవత్సరాల్లోపు ఉండాలని అన్నారు. వితంతువులు, దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా సమయంలో 70 శాతం హాజరు ఉంటే కుట్టు మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

సూర్య

గురువారం | 20 మార్చి 2025

## రెవెన్యూ సదస్సులో నమోదైన

# భూ సమస్యలను పరిష్కరించాలి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జాయింట్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్** : జిల్లాలో రీ సర్వే గ్రామ సభ, రెవిన్యూ సదస్సులలో నమోదైన భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య పేర్కొన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదోని సబ్ కలెక్టర్మౌర్య భరద్వాజ్, జిల్లా అధికారులు, ఎమ్మిగనూరు, ఆదోని తహశీల్దార్లతో రీసర్వే జరిగిన గ్రామాల్లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే జరిగిన గ్రామాల్లో అధికంగా వచ్చిన ఫిర్యాదులకు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల పట్టా భూములు, ఇనాం భూములుగా నమోదు కావడం వలన ఎదురైన సమస్యలతో క్షేత్రస్థాయిలో ధర్యాప్తు చేసి పరిశీలించి పరిష్కరించడం జరిగిందన్నారు. ఆదోని మండలంలోని కుప్పగల్, ధణాపురం, నారాయణపురం గ్రామాల్లో 303మంది రైతుల భూ సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదోని, ఎమ్మిగనూరు తహశీల్దార్లు శివరాముడు, శేషఫణి, జిల్లా కార్యాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెరూర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో గ్రామ దేవత పెద్దమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించారు. బుధవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ గ్రామ రైతు సంఘం ఆహ్వానం మేరకు టంగుటూరు గ్రామానికి వెళ్లి గ్రామ దేవత పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు వారికి సాదర స్వాగతం పలికారు. గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పందిరిలో పెద్దమ్మ తల్లి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బి.సి ఇందిరమ్మ

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. నంద్యాలలోని గుడ్‌షెప్పర్డ్, శ్రీ చైతన్య ఎన్‌జివోస్ కాలనీ, గురురాజ, శ్రీశైలా సాయిబాబ నగర్, ఎస్పీజీ పాఠశాల, శ్రీ చైతన్య వై జంక్షన్, శ్రీ చైతన్య మున్సిపల్ ఆఫీస్ వెనుక, బాలికల ఉన్నత పాఠశాల, తదితర పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఫోక్సో యాక్ట్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పెద్దపాడు గ్రామంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో బుధవారం ఫోక్సో యాక్ట్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి పి దివాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు కలవని తెలిపారు. ఈ సదస్సులో ఇంచార్జ్ హెచ్ఎం పద్మావతి,టీచర్లు సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రేతలపై బైండోవర్ కేసులు

**బనగానపల్లెరూర్,న్యూస్ః** బనగానపల్లె ఎక్సైజ్ పరిధిలో నాటుసారా అమ్ముతున్న వారిపై బైండోవర్ కేసులను నమోదు చేసినట్లు ఎక్సైజ్ సి.ఐ వర్ధనాదేవి, ఎస్.ఐ కమలాకర్ తెలిపారు. బుధవారం నాడు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ జిల్లా అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామ ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన జీవనం కొనసాగించాలని ప్రశాంతతకు ఆటంకం కలిగించేలా నాటుసారా తయారు చేయడం కానీ తరలించడం కానీ జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే నాటుసారా విక్రయిస్తున్న ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సారా విక్రయించడం వల్ల ఆరోగ్యాలు పాడుకావడమేకాకుండా గ్రామంలో గొడవలు సృష్టించడానికి కారణం అవుతున్నాయన్నారు. ప్రశాంతమైన జీవితం గడపాలంటూ నాటుసారా జోలికి వెళ్లవద్దని వారు సూచించారు.



## ఇఫ్తార్ విందులో బైరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని హుసేనాపురం గ్రామంలో జామియా మసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందులో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం ఎంతో పుణ్యకార్యమన్నారు. ముస్లిం నాయకులు,జామియా మసీదు కమిటీ సభ్యులకు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఈద్ ముబారక్‌తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ ఖాన్, హుసేన్‌మియ్యా, ట్రాక్టర్ మహమ్మద్,పి ఉసేన్ సాహెబ్,గౌండ అలీషా,అక్బర్ సాహెబ్,హుసేనాపురం టిడిపి నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణానికి బి.సి రాజారెడ్డికి ఆహ్వానం

**బనగానపల్లెరూర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో ఏప్రిల్ 7వ తేదీన నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డిని పసుపల గ్రామ టీడీపీ నాయకులు ఆహ్వానించడం జరిగింది. శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పసుపల గ్రామంలో ఏప్రిల్ 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు బాలనాయుడు, షేక్షావలి, రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, తదితరులు బి.సి రాజారెడ్డిని కలిసి సీతారాముల కళ్యాణ మహోత్సవములో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది.

## పాఠశాలకు అవార్డు సాధించిన ఉపాధ్యాయులకు సత్కారం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహా నంది మండలం తిమ్మాపురం ఆదర్శ పాఠశాలకు జాతీయ స్థాయిలో రెండు అవార్డులు సాధిం చేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. బుధవారం తిమ్మాపురం గ్రామ సర్పంచు పల్లె శ్రీలక్ష్మి, తోటి ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ లక్ష్మణ రావు కలిసి ఉపాధ్యాయులు శైలజ, అసీఫా బాను, శ్రీకళను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని రెండు జాతీయ స్థాయి అవార్డులు సాధించడం గర్వకారణమని అన్నారు. ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించడం శుభసూచికమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.




ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎక్కడైనా ప్రైవేటు ఆసుప్రతుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ, డివిజన్ స్థాయి అడ్వైజర్ కమిటీ చైర్మన్ సందీప్ కుమార్ హెచ్చరించారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో పిసి, పిఎన్‌డిటి సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డిస్ట్రిక్ట్‌లో ఉండే స్కానింగ్ సెంటర్స్ కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్‌కు అప్లై చేసుకున్న వాటిని ప్రోగ్రాం ఆఫీసర్లు తనిఖీలు చేసి వారియొక్క పత్రాలు సరిగా ఉంటే వాటి ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను జిల్లా స్థాయి కమిటీకి సమర్పించి ఆమోదం పొందిన తర్వాత వారికి సర్టిఫికేట్లు జారీ చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ నాగ ప్రసాద్‌బాబు,డెమో శ్రీనివాసులు, సిడిపిఓ అనురాధ, డిప్యూటీ డెమో చంద్రశేఖర రెడ్డి, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆర్డీఓ సందీప్ కుమార్

## ఫోక్సో జడ్జీ రాజేంద్రబాబును కలిసి లీగల్ అడ్వైజర్ శిల్ప

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఈ రాజేంద్రబాబుని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమంలో భాగమైన సఖీ వన్ స్టాప్ సెంటర్ లీగల్ అడ్వైజర్ డి శిల్ప బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా వన్ స్టాప్ సెంటర్ యొక్క ఐదు సేవల గురించి, వారి శాఖ తరపు ఉన్న ఫోక్సో కేసుల గురించి విక్టిమ్ కాంపిన్సేషన్ ప్రొసిజర్ గురించి జడ్జితో ఆమె చర్చించారు. ఇందుకు జడ్జి రాజేంద్రబాబు సానుకూలంగా స్పందించారు.



## రగ్బీ విజేతలు బెళగల్ ,లక్ష్మాపురం జట్లు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి జిల్లా స్థాయి అంతర్‌రాష్ట్ర పాఠశాలల అండర్-12 రగ్బీ పోటీల్లో బాలుర విభాగంలో సి బెళగల్ జట్టు,బాలికల విభాగంలో నందికోట్కూరు పరిధిలోని లక్ష్మాపురం జట్లు విజేతలుగా నిలిచి కప్పుతో పాటు పతకాలు,ప్రశంసపత్రాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపి గురుకులం బాలికల ఇంచార్జ్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి,బాలుర ప్రిన్సిపల్ వేణుగోపాల్, రగ్బీ రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బాలుర గురుకులం వైస్ ప్రిన్సిపల్ మూర్తి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఇటువంటి పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర,మహబూబ్ సుభాని,రాజేశ్వరి, రవి, కిరణ్, రామ్మోహన్,హుస్సేనమ్మ,సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని కృష్ణానగర్‌లో నివాసముంటున్న మతిస్థిమితం లేని పి రహీంబి అనే 40ఏళ్ల మహిళ మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి కనబడుట లేదని 4వ పట్టణ ఎస్ఐ గోపినాథ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భర్త నుంచి విడిపోయి గత కొన్ని సంవత్సరాలుగా తన అన్న ఇంట్లోనే జీవనం కొనసాగిస్తుంది. మతిస్థిమితం లేని కారణంగా అన్ననే ఆమెకు మందులు ఇప్పించి వైద్యం చేయించేవారు. అయితే మంగళవారం ఉదయం ఎవరికి చెప్పకుండ ఇంటి నుండి వెళ్లిపోవడంతో చుట్టుపక్కల వారిని విచారించి కనబడక పోవడంతో మతిస్థిమితం లేని మహిళ అన్న పిరాన్ సాహెబ్ 4వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపినాథ్ తెలిపారు. ఎవరైనా మహిళను గుర్తిస్తే 4వ పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.



సూర్య





పరిశ్రమల యాజమాన్యాలతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

### పరిశ్రమల్లో ప్రమాదాలు తలెత్తకుండా...

# భద్రతా ప్రమాణాలు పాటించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల్లో ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు పరిరక్షణ చట్టం 1986 ప్రకారం భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ పరిశ్రమల యాజమాన్యాలను సూచరించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో ఆర్డీవో విశ్వనాథ్, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి బాలరాజు, ఎస్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిశ్రమల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించే సమయంలో అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జీఎంను ఆదేశించారు. పరిశ్రమల్లో ఏవైనా చిన్న లోపాల వల్ల ఆన్‌సైట్‌లో ఏర్పడిన ప్రమాదాన్ని అక్కడే నివారించి ఆఫ్ సైట్‌లోకి ప్రమాదం వ్యాపించకుండా తప్పనిసరి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కూడా ఏవైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుంచి ఏవిధంగా బయటపడే అంశాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. పరిశ్రమల్లో కాలం చెల్లిన అగ్నిమాపక పరికరాలను వినియోగించకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిశీలిస్తూ ఉండాలన్నారు. అకస్మాత్తు ప్రమాదాలు జరిగినప్పుడు ఆటో అలారం, వర్క్ పర్మిట్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని మార్చి 4వ తేదీన నేషనల్ సేఫ్టీ డేలో భాగంగా మార్చి 10వ తేదీ వరకు నేషనల్ సెక్యూరిటీ వీక్ వారోత్సవాలు నిర్వహించి జిల్లాలో ఉన్న పరిశ్రమల చుట్టూ ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులను అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు పాటిస్తున్న భద్రతా ప్రమాణాలను పరిశ్రమల యాజమాన్యాలను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# ప్రమాద బాధితులకు రూ.2లక్షలు అందజేత

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది దేవ స్థానం పరిధిలోని నాగనంది సదనం కూల్చివేత సంఘటనలో మరణించిన ప్రమాద బాధితులకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్ర శేఖర్ ఆజాద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ప్రమాద సంఘటనపై మహానంది క్షేత్రంలో పరిశీలనలు చేశారు. అధికారుల నుంచి సమాచారం సేకరించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేశారు. దేవస్థానం కార్యాలయంలో ఆ శాఖ అధికారులతో, ఈఓతో చర్చించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు దేవస్థానం తరపున రూ.లక్ష, కాంట్రాక్టర్ నుంచి రూ.లక్ష కలిపి రూ.2 లక్షలు కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. నివేదికలు తయారు చేసి కమీషనర్‌కు పంపనున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ నుంచి కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ గురుప్రసాద్, అసిస్టెంట్ కమీషనర్ మోహన్, బనగానపల్లె గ్రూపు దేవాలయాల ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డి, ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలను ఆదుకోవాలి–టీడీపీ** మహానంది క్షేత్ర పరిధిలో జరిగిన సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను దేవాదాయ శాఖ అన్ని విధాలా ఆదుకోవాలని ఆర్‌జెసికి వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం కెసి కెనాల్ చైర్మెన్ బన్నూరు రామలింగా రెడ్డి, మండల నాయకులు నాగభూపాల్ రెడ్డి, చంద్రమౌలీశ్వర్ రెడ్డితో పాటు తదితర టీడీపీ నాయకులు ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రమాద బాధిత కుటుంబాలకు సహకారం అందించి కుటుంబాలకు న్యాయం చేయాలని వారు కోరారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని మీ శాఖ తరపున మీరు న్యాయం చేయాలని కోరారు. వీరి వెంట గంగిశెట్టి మల్లికార్జున రావు, వేమూరు కేశవ రావు, శివ, కూటమి నాయకులు నాగేశ్వర్ రావు, మహేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌జెసి



ఆర్‌జెసికి వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

# దేవస్థానం భూములను కాపాడండి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** బేతంచెర్ల పట్టణం, మండలంలోని గ్రామాలలోని దేవస్థానం భూములను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు డిమాండ్ చేశారు. దేవస్థానం భూములను కాపాడాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, బేతంచెర్ల మండలం సీపీఐ కార్యదర్శి భార్గవ్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, తదితరులు కలిసి నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ బేతంచెర్ల పట్టణం, మండలంలోని గ్రామాలలో ఉన్న ఆంజనేయస్వామి, చెన్నకేశవ స్వామి, మాధవస్వామి ఆలయాలకు చెందిన సుమారు 200 ఎకరాల భూములు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న నాయకులు తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి భూములను కబ్జా చేసి దేవస్థానాలకు వచ్చే ఆదాయం సైతం గండికొట్టి అనుభవిస్తున్నారన్నారు. ఇల్లు లేని నిరుపేదలు రెండు సెంట్లస్థలం ఆక్రమించి ఇళ్లు నిర్మించుకుంటే వాటిని స్వాధీనం చేసుకొనే అధికారులు పెద్దస్థాయిలో దేవస్థానం భూములు ఆక్రమణకు గురవుతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఆక్రమించిన భూముల విలువ దాదాపు రూ.200కోట్లు ఉంటుందన్నారు. 175,235,293, 306,334,338,393, 543,545, 640, 646, 674, 780, 772, 778, 903, 911, 1004, 1183, 612, 810 దేవస్థానాల భూముల సర్వే నెంబర్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దేవుని మాన్యం భూములను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.

# కె.జి.బి.వి స్కూల్‌లో 6,11 తరగతుల ప్రవేశాలు



**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండలంలోని అమ్మిరెడ్డి నగరంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం స్కూల్ నందు 6వ తరగతి , ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ జయామణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అడ్మిషన్లు ప్రారంభం తేదీ 22.03.25 నుండి 11.04.25 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని పేద ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లు మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని ఆమె తెలిపారు. కావున ఆయా గ్రామాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.స్పెషల్ ఆఫీసర్ జయామణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత పనుల నిర్వహణపై అభిప్రాయాలు తెలపాలి

### – కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో రోజువారి స్వచ్ఛత పనులపై నగర ప్రజలు తమ అభిప్రాయం తెలపాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నగరాల్లో,పట్టణాల్లో పారిశుద్ధ్య స్థితిగతులపై మదింపు జరిపి ర్యాంకులు ప్రకటిస్తున్న విషయం అందరికి తెలిసిందేనని అన్నారు. కర్నూలు నగరం ఆరంభంలో 221వ ర్యాంకులో ఉండగా ప్రజలందరి భాగస్వామ్యంతో పురోగతి సాధించుకుంటూ గత ఏడాది 32వ ర్యాంకుకు చేరుకున్నదని పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది సింగిల్ డిజిట్ ర్యాంకు సాధించాలనే సంకల్పానికి నగరంలోని ప్రతి పౌరుడి సహకారం అవసరం అన్నారు. ఇందుకోసం స్వచ్ఛ సర్వేక్షన్ **వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్ః//** ఎస్‌బిఎంయుఆర్‌బిఎన్.ఓఆర్‌జి/ఎఫ్‌ఈఈడిబిఏసికెను ఓపెన్ చేసి స్వచ్ఛతకు సంబంధించి 10ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలన్నారు. ఈ సర్వే మార్చి 31నాటికి పూర్తవుతుందన్నారు. కర్నూలు నగర ర్యాంకును జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి పౌరుడు ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాలని కమీషనర్ కోరారు.

# కోసిగి యస్ఐగా హనుమంతరెడ్డి

### – పదవీ బాధ్యతలు చేపట్టిన యస్ఐ




**కోసిగి మేజర్ న్యూస్ :** కోసిగి మండల యస్ఐగా హనుంతరెడ్డిని నియమించడం జరిగింది. బుధవారం ఆయన పదవీబాధ్యతలను చేపట్టారు. కోసిగి యస్ఐగా ఉన్న చంద్రమోహన్‌ను కర్నూల్ 3టౌన్‌కు బదిలీ చేయడంతో ఆయన స్థానంలో హనుమంతరెడ్డిని యస్ఐగా జిల్లా అధికారులు నియమించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఘర్షణలకు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లేబర్ టార్గెట్ 100 శాతం పూర్తి



మాట్లాడుతున్న ఏపీవో రవిప్రకాశ్

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** 2024–2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేబర్ టార్గెట్ లక్ష్యాన్ని పూర్తి చేసి నట్లు ఏపీవో రవిప్రకాశ్ తెలిపారు. బుధవారం ఏపీవో మాట్లాడుతూ 156918 కూలీల లక్ష్యాన్ని నిర్ధేశించగా 158884 మందికి పని దినాలు కల్పించడం జరిగిందని అన్నారు. వ్యవసాయ పంట కుంటలు మార్చి నెలకు 14 నిర్మించాల్సి ఉండ గా ఇందులో 5 పూర్తి కాగా మరో 5 నిర్మాణ దశలో ఉన్నాయ ని అన్నారు. 605 ఇంకుడు గుంతలను నిర్మించాలని ప్రభు త్వం లక్ష్యాన్ని నిర్ధేశించిందని అన్నారు. ఈ పనులను 100 శాతం పూర్తి చేయాలని సమావేశంలో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెం ట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ కన్సల్టెన్సీలను ఆదేశించారు.

# విద్యార్థులు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి



విద్యార్థులకు ఫోక్సోచట్టంపై అవగాహన కల్పిస్తున్న న్యాయవాధి సుదర్శన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది సుదర్శన్ అన్నారు. బుధవారం సీనియర్ సివిల్‌జడ్జి ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాధి సుదర్శన్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం 2012 సంవత్సరంలో అందులో 46 సెక్షన్ పొందుపరిచారన్నారు. 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలపై లైంగిక దాడులకు పాల్పడితే తరితగతిన బెయిల్ కూడా రావడం కష్టమని తెలిపారు. నేరతీవ్రత బట్టి 10 సంవత్సరాల జైలు శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష లేదా మరణ శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. ఈకేసులకు ఎవ్వరూ అతీతులు కారని ఎవ్వరైనా ఇవే శిక్షలు వస్తాయని తెలిపారు. యువత చెడు మార్గాలవైపు వెళ్ళకుండా మంచి భవిషత్ నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మావతి బాయి, తెలుగు అధ్యాపకులు విద్యాసాగర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం | 20 మార్చి 2025

## ప్రభుత్వం చెప్పిన సర్వేలను త్వరగా పూర్తి చేయాలి


రికార్డులను పరిశీలిస్తున్న ఆడిషినల్ డీఎంహెచ్వో సత్యవతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** వైద్యఆరోగ్యశాఖలో ప్రభుత్వం చేయమని ఆదేశించిన సర్వేలను వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది త్వరగా పూర్తి చేయాలని అడిషినల్ డిఎంహెచ్వో సత్యవతి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజు ఓపి ఎంత ఉంటుంది. రెగ్యులర్ రోగులు ఎంత మంది ఉన్నారని అడిగితెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలోని గదులను, స్టోరూమ్, వార్డు గదులను,ఇతర గదులను ఆమెపరిశీలించారు. రోగులకు వైద్యం సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని అజాగ్రత్తవహించారాదని సిబ్బందికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యులు రంగారవళి. రజిని, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రంను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను బుధవారం పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు అబ్రహం పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని గదులను, పరీక్షలు వ్రాసే విద్యార్థులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ బుధవారం హిందీ పరీక్ష జరుగుతుందని తెలిపారు. అలాగే గోనెగండ్ల మం డలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో 625 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 615 మంది పరీక్షకు హాజరయ్యారని పది మంది హాజరు కాలేదని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆయుః శాఖా అధికారుల ఆధ్వర్యంలో విస్తృత తఖీలు


తనిఖీ చేస్తున్న ఆయుఃశాఖ అధికారులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో ఆయుః శాఖ అధికారుల ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా బనగానపల్లె పట్టణం నందు అనధికారికంగా ఏవిధమైన వైద్య అర్హతలు లేని నకిలీ వైద్యుడు టి. సూర్య నారాయుడు అనే వ్యక్తి చాలాకాలం నుండి పక్షవాతానికి వైద్యం అందిస్తున్నా దని సోషల్ మీడియాలో తానే ప్రచారం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యానికి హాని చేస్తున్నాడని ఫిర్యాదులు రావడంతో ఆయుఃశాఖ అధికారులు వీటిపై స్పందించి ఆయుఃశాఖ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ రవికుమార్, బనగానపల్లె ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిని డాక్టర్ టి. వనిత తనికీకి వెళ్లగా ఈ విషయాన్ని ముందుగానే గ్రహించిన సూర్యనాయుడు అక్కడి నుండి పారిపోయాడు. ఈ తనిఖీలో ఆసుపత్రి సిబ్బంది షకీల్ అహ్మద్, ఉస్మాన్ బాష పాల్గొన్నారు. ఈ తనిఖీలకు బనగానపల్లె సి.ఐ ప్రవీన్ కుమార్ తన సిబ్బందితో సహకరించారు.

## తిరుమల సంచారానికి బయలుదేరిన అహోబిల పీఠాధిపతి


పీఠాధిపతికి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహదేశికన్ బుధవారం ఉదయం అహోబిలం నుండి తిరుమల సంచారానికి బయలుదేరారు. అహోబిల బ్రహ్మోత్సవాలకు అహోబిలం చేరుకున్న పీఠాధిపతి తెప్పోత్సవాలు ముగియగానే తిరుమల సంచారానికి బయలుదేరారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణాలను పూర్తి చేయాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండలంలో గత కొంత కాలంగా అసంపూర్తిగా మిగిలిన పాఠశాల భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు వేగవంతంగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిఉదయ్, గోనెగండ్ల మండల అధ్యక్షుడు పవన్తేజ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వేముగోడు, పుట్టపాశం, హెచ్.కైరవాడి,కులుమాల, చిన్నమరివీడు గ్రామాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు పర్యటించి అసంపూర్తిగా మిగిలిన భవనాలను పరిశీలించి వాటి ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో విద్యార్థులకు సరిపడ గదులు ఉన్న పాఠశాలలు లేవని అందుచేత విద్యార్థులు ఆరుభయట చెట్ల కింద చదువు కోవాల్సి వస్తు ందని వారు అన్నారు. గత 20 రోజుల క్రితం పోల్కల్ గ్రామంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి గదులు లేక ఆరుబయట ఏర్పాటు చేస్తు ప్రమాదవశాత్తు చెట్టు కూలి విద్యార్థిని పై పడి మృతి చెందిన సంఘటన జరిగిందని వారు గుర్తు చేశారు. అందుచేత అధికారులు తగు చర్యలు తీసుకొని భవన నిర్మాణ పనులు వేగవంగా జరిగేలా చూడాలని పెండింగ్లో ఉన్న నిధులను ప్రభుత్వం కేటాయించి పనులు త్వరగా జరిగేలాచూడాలని కోరారు.సంఘంనాయకులు వినయ్. విక్రమ్,అన్నమయ్య పాల్గొన్నారు.




## విద్యుత్ వినియోగదారులు సదవకాశాన్ని వినియోగించుకోండి.. ఏడి ఈ శ్రీనివాసులు


ఎడి ఈ.శ్రీనివాసులు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులు గృహపకరానికి ఉపయోగపడే విధంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకునేటప్పుడు వాడుకునే లోడు ఇప్పుడు వాడే విధానాన్ని బట్టి గృహల వినియోగదారుని ఇళ్లలో, హీటర్లు ఫ్రిజ్లు కూలర్లు ఏసీలు ఉన్నవారికి అత్యధిక లోడు ఉండడంతో 50% సబ్సిడీ ఇస్తున్నారు ఇందుకుగాను అధికలోడు ఉన్న విద్యుత్ వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఏడి శ్రీనివాసులు, ఏఈ క్రాంతికుమార్ మండల ప్రజలను కోరుతున్నారు సంబంధించిన పూర్తి వివరాలు అందజేయాలని మండల విద్యుత్శాఖ ఏఈ క్రాంతి కుమార్ తెలిపారు. అధిగలోడును వాడటం వల్ల తరచుగా ఫీజులు వైర్లు కట్టవడం జరిగి విద్యుత్ నియంత్రిగాను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది దీనికి అదనంగాలోడును వసూలు చేస్తారు అధికలోడు వాడుతున్న వారికి గుర్తించి ఒక కిలోవాటుకు 2000 రూపాయలు చెల్లించమని ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయి వారికినోటీసులు జారీ చేస్తారు అది కాకుండా అటువంటి వారికి ప్రత్యేక సదుపాయంగా 50% సబ్సిడీతో 1000 రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నామని అధికారులు తెలిపారు విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్అధికారులు కోరుతున్నారు.

## పన్నుల ద్వారా పంచాయతీలకు రూ.10.43 ఓట్ల ఆదాయం : డిపిఓ జమివుల్లా



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలోని 489 గ్రామ పంచాయతీలకు పన్నుల రూపంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.10.43 కోట్ల ఆదాయం సమకూరిందని జిల్లా పంచాయితీ అధికారి జమివుల్లా తెలిపారు. ఆయన బుధవారం సాధారణ తనిఖీల్లో భాగంగా చాగలమర్రిలోని 5 సచివాలయాలు, పంచాయితీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన సచివాలయ సిబ్బందితో సమావేశమై సిబ్బంది నిర్వహిస్తున్న ఎన్ఎంఆ, పి4, డబ్ల్యూఎఫ్ హెచ్, హౌస్హోల్డ్, పరిష్కార వేదిక పై ప్రజల అభిప్రాయలతో పాటు వివిధ సర్వేలపై ఆరా తీసారు.ఈ సందర్భంగా ఆయన పంచాయితీకార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వివిధ పన్నుల రూపంలో రావలసిన రూ.10.43కోట్లకు గాను ఇప్పటి వరకు రూ.6.43కోట్ల రూపాయలతో 61శాతం పన్నులు వసూలైనట్లు ఆయన తెలిపారు.15వ ఆర్థిక ప్రణాళిక సంఘం ద్వారా జిల్లాలోని 489 పంచాయితీలకు రూ.28.00 కోట్ల రూపాయలు మంజూరైయ్యాయన్నారు. ఈ నిధులను పారిశుద్యం, పారిశుద్య కార్మికుల జీత భత్యాలకు, త్రాగు నీటి అవసరాలకు ఆ తరువాత అభివృద్ధి పనులకు వినియోగించాల్సి ఉందన్నారు. ఈ ఏడాది విసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ఆర్డబ్ల్యూఎస్ శాఖతో పంచాయితీరాజ్ శాఖ సమన్వయంతో పనిచేస్తుందన్నారు. అదే విధంగా కొన్ని నెలలుగా పంచాయితీ ఈఓ స్థానం ఖాళీగా ఉందని. భర్తీ చేయాలని. గ్రామ పంచాయితీ పారిశుద్ద సిబ్బంది కొరత లి ఉందని విలేఖరులు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఆయన సమాధానమిస్తు పంచాయితీరాజ్ శాఖా మంత్రి రాష్ట్రంలోని పంచాయితీ రాజ్ శాఖలో వున్న ఖాళీలను భర్తీ చేసేందుకు శాఖలో పదోన్నతులు చేపట్టారని, 10 రోజుల్లో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. అదేవిధంగా చాగలమర్రిమైజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రస్తుతం 39 మంది పారిశుద్య కార్మికులు ఉన్నారని గ్రామ జనాభా రేషియోను బట్టి మరో 15 మంది కొత్త వారిని ఏర్పాటు కార్యక్రమంలో ఈఓపిఆరి తాహెర్ హుసేన్, సచివాలయాల సిబ్బంది. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూమి కబ్జా చేయలేదు..వైసిపి నేత.జె.ముక్కరన్న

**ఆధారాలతోనే భూరీసర్వే చేయించుకున్నాం.**
**వైసీపీ నేత జగత్పాగారి ముక్కరన్న వెల్లడి..**


మాట్లాడుతున్న వైసిపి నేత.జె.ముక్కరన్న

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్ద కడుబూరు గ్రామానికి చెందిన వైసిపి నేత కోసిగి వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఉపాధ్యక్షుడు జగత్పా గారి ముక్కరన్న పెద్దకడుబూరు గ్రామంలో సర్వే నెంబరు 164ఏ/5.165లో 3. ఎకరాల7సెంట్లు భూమిని రూ3 కోట్లువిలువ గల భూమిని కబ్జా చేశాడని గంగులపాడు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కురువకృష్ణ. కురువసోమ. మోదీన్ పీరాలు చేసిన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఇది కేవలం నిరాధారమైన ఆరోపణలు మాత్రమేనని అలాగే తాను ఏనాడు కూడా భూకబ్జాలకుపాల్పడ లేదని, తాను సరైన ఆధారాలతోనే ఆ భూమిని భూరీసర్వే చేయించి పట్టాదారు పాసుపుస్తకాలు పొందడం జరిగిందని కోస్గి వ్యవసాయ మార్కెట్ యార్డుమాజీ ఉపాధ్యక్షులు. పెద్దకడుబూరు మండల వైసిపి నాయకుడు జగత్పాగారి ముక్కరన్న అన్నారు. పెద్ద కడుబూరు గ్రామంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగులపాడు గ్రామానికి చెందిన కురువ పెద్ద లింగప్ప కురువ భీమన్నల పేరు మీద ఉన్న భూమిని మాతండ్రి గారైన జగత్పాగారి హనుమన్న 1946వసంవత్సరం. జూలై6వ తేదిన కేవలం రూ.450లకు 3.66ఎకరాలు భూమిని కొనుగోలుచేయడం జరిగిందన్నారు.అలాగేభూరీసర్వే సమయంలో మాతండ్రి కొనుగోలు చేసిన భూములకు సంబంధించిన పత్రాలు. గుత్తా రశీదులు తమ దగ్గర ఉన్నాయని.భూమికి సంబంధించిన వివరాలు తాహశీల్దారుకు చూపించడం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో సర్వేర్ తమ పోలానికి వచ్చివిచారణ చేపట్టగా అందులో హనుమన్నకు సంబంధించిన భూమి అని తేలిందని తెలిపారు. అదేవిధంగా గతంలో ఈ భూమిలో గంగులపాడు గ్రామానికి చెందిన రైతులు ఎవ్వరు కూడా సాగులో లేరని. నాదగ్గర ఉన్న ఆధారాలతో ఆ భూమిని నాభార్య అయిన రూతమ్మ పేరుమీద పట్టాదారు పాసు పుస్తకం ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఆ తర్వాత నా కొడుకు హనుమన్న పేరు మీద దాన విక్రయం కింద రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన కురువ కృష్ణ. కురువసోమువాళ్ల తాతగారైన పెద్ద లింగప్ప. భీమన్న పెద్దకడుబూరు గ్రామానికి చెందిన భూమి సర్వే నెంబరు 164. 165.సర్వే నెంబర్లుకు సంబంధించి 3-07మూడు ఎకరాల ఏడు సెంట్లు భూమిని అప్పటి బళ్లారి జిల్లాలో రిజిస్ట్రేషన్ అయినట్లు నకిలీ పత్రాలు చూపించి ఆ భూమిలు తమవి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గంగులపాడు గ్రామానికి చెందిన కురువ కృష్ణ. కురవ సోములు తమపై తప్పుడు ప్రచారం మానుకోవాలని అలాగే తమను భూకబ్జాలకుపాల్పడినట్లు పత్రికల్లో వార్తలు రాయించడం మానుకోవాలి అని ఘాటుగా హెచ్చరించారు.

## క్లస్టర్ పరిధిలో 15వేల మందికి 100 రోజుల పనిదినాలు

**ఎన్ఆర్ఏజిఎస్ ఎపిడి సాంబశివరావు**

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** కోవెలకుంట్ల క్లస్టర్ పరిధిలోని 12 మండలాల్లో ఎన్ఆర్ఏజిఎస్ ద్వారా 15 వేల మందికి 100 రోజుల పాటు పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఇప్పటి వరకు 12 వేల మంది పనిచేస్తున్నారని ఏపిడి సాంబశివరావు అన్నారు. ఆయన బుధవారం చాగలమర్రిలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్ఆర్ఏజిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి నిర్దేశించిన 3,200 మంది కూలీలకు గాను 2200 మంది మాత్రమే పని చేస్తున్నారని, ఈ సంఖ్యను వెంటనే పెంచాలని ఎస్ఏ, టిఏలకు ఆదేశించారు. అదే విధంగా ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో లక్ష ఫారం పొండ్లు ఏర్పాటు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తున్నారన్నారు. అదే విధంగా మన మండలానికి మంజూరు చేసిన ఫారంపొండ్లను పూర్తి చేయాలని, మండలానికి మంజూరైన 74 ఇంకుడు గుంతలను ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ఎన్ఆర్ఆజిఎస్ ద్వారా అభివృద్ది చేయటానికిఅవకాశాలున్నస్మశానాలను గుర్తించాలన్నారు.


మాట్లాడుతున్న ఏపిడి సాంబశివుడు

# పన్నుల వసూలులో ఎమ్మిగనూరు ప్రథమ స్థానం

**ఇప్పటి వరకు రూ. 4 కోట్ల 51 లక్షలు వసూలు**

**మున్సిపల్ ఆర్వో అస్లాం బాషా**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్** : ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2024-25కు సంబందించిన ఎమ్మిగనూరు మున్సిపాలిటీ ఆస్తి, ఇంటి, కొళాయి పన్నుల వసూళ్లలో ప్రథమ స్థానంలో ఉందని మున్సిపల్ఆర్వో అస్లాం బాషా తెలిపారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ ఏడాదికి రూ. 6 కోట్ల 50 లక్షలకు గాను ఇప్పటి వరకు పన్ను



మున్సిపల్ ఆర్వో అస్లాం

లు రూ.4కోట్ల 51లక్షలు వసూలు చేసి 62 శాతంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీ ముందంజలో ఉన్నామన్నారు.అలాగే కొళాయి పన్నులు రూ. 2 కోట్ల 9 లక్షలు వసూలు చేయడం జరిగిందన్నారు. మార్చి నెలాఖరిలోపు రూ. 1 కోటి రూపాయలు పన్నుల వసూలకు టార్గెట్ పెట్టుకోవడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యంతో ప్రతి వార్డులో తిరిగి పన్నులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. పన్నుల వసూలు కోసం సిబ్బంది ఎక్కువ సమయం కేటాయించడం, ప్రజల్లో అవగాహన కలిగించడం, సమావేశాలు ఏర్పాటు చేయడం వంటి వల్ల పురోగతి సాధించడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు పన్నులు చెల్లించేందుకు మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పన్నులు వసూలు ద్వారా పట్టణ అభివృద్ధికి ఆటంకం ఉండదన్నారు. ప్రజలందరూ కూడా పనులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమిషనర్ గంగిరెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది సహకారంతో ఉమ్మడి జిల్లాలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పన్ను వసూళ్లలో ఇప్పటి వరకు మొదటి స్థానం రావడం జరిగిందన్నారు.

# కేసీ కెనాల్ 16వ లాకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కేసీ కెనాల్16వలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని ఆళ్లగడ్డ తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి అధికారులను కోరారు. బుధవారం ఆయన రైతులతో కలిసి దొర్నిపాడు కేసీ కెనాల్ నుండి 16 వ లాక్ వరకు పర్యటించారు. 16 వ లాకు నుండి అయ్యలూరి మెట్ట వద్ద ఉన్నకేసీకెనాల్‌ను పరిశీలించి అనంతరం వెలుగోడు రిజర్వాయర్కు వెళ్లి అక్కడ అన్నిటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ కేజీ కెనాల్ లో నీరు తక్కువగా ఉన్నందువల్ల తెలుగు గంగనుండి నీరు ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులతో మాట్లాడి మచ్చుమర్రి నుండి కేజీ కెనాల్కు నీరు ఏ విధంగా అందించారో అలాగే సంత జూటూరు తెలుగుగంగ లో కాలువ నుండి 16 వ లాకు వరకు నీరు ఇవ్వాలని అధికారులను కోరడం జరిగింది. రైతులకు రాజకీయాలతో సంబంధం లేదని రైతుల కోసం మేము ఎలాంటి త్యాగానికైనా సిద్ధమని కేసీ కెనాల్ 27వ



రైతులతో కలిసి కెసి కెనాల్ నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న భూమా జగత్విఖ్యాత్ రెడ్డి

లాకు వరకు నీరు అందించేలా చూస్తామని రైతులకు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆయనతోపాటు రైతు సంఘం నాయకులు సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, కెసికెనాల్ డి సి 7,8 కమిటీ చైర్మన్లు బబ్బూరి వెంకటస్వామి, ప్రసాద్ రెడ్డి, రైతు సంఘం నాయకులు, కేసీ కెనాల్ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో వంద రోజుల కుటుంబాలను గుర్తించండి -ఏపిడి.అల్లిపిరాన్

**సి.బెళగల్ మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథంలో వందరోజుల పని దినాలకు దగ్గరగా వున్నా కుటుంబాలను గుర్తించాలని ఏపీడి. అల్లిపీరాన్ సూచించారు. బుధవారం మండల పరిషత్ మీటింగ్ హల్ నందు ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మండల ఎంపీడీఓ రాణెమ్మ, ఏపీ డి అల్లిపిరాన్,ఇసి. రంగస్వామి, హౌసింగ్ ఏఇ.సుమంత్ తదితరులు పాల్గొన్నరు. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి ఏపిడి. అల్లిపిరాన్ మాట్లాడుతూ



ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశంలో అధికారులు

మండలంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కుటుంబాలు వంద రోజుల పనిది నాలకు దగ్గరలోఉన్న కుటుంబాలను గుర్తించి వారికీ వందరోజులపని పూర్తి చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. హౌసింగ్ లబ్ధిదారులకు మ్యాండెసు పనిది నాలు కల్పించాలని సూచించారు. మండలంలో ఆర్టికల్చర్ రైతులకు త్వరగతినా బిల్లులు మంజూరు చేయాలనీ ఉపాధి పని ప్రదేశంలో వేతనదారులకు సరైన వసతులు కల్పించాలని ఎంపీడీఓ రాణెమ్మ సూచించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, సినియర్ మెటీలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని 3 పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతవాతవరణంలో జరుగుతున్నాయని, కేంద్రాల్లో విద్యార్థులకు అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మనోహర్రెడ్డి, మధుసుధాకర్లు తెలిపారు. వారు బుధవారం చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. అదే విధంగా స్థానిక సెయింట్ ఆన్స్ పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ అధికారి నాగరాజు తనిఖీ చేశారు. ఆయన పరీక్ష ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు అక్కడే విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతమైన వాతవరణంలో, ఇన్విజిలేటర్ల పర్యవేక్షణలో, పోలీసు సిబ్బంది బందోబస్తు మధ్య విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని సంతృప్తి వ్యక్తపరిచారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 255 మంది విద్యార్థులకు గాను నలుగురు, బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 247 మంది విద్యార్థులకు గాను ముగ్గురు, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 235 మంది విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు గెగజరెనటు పర్యవేకకులు అనురాద న్యాయతుల్లా తెలిపారు.

# ప్రజాప్రతినిధులు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

**- టమోటా ప్రాసెసింగ్ యూనిట్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే**

**- కాంగ్రెస్ ఇంచార్జీ క్రాంతి నాయుడు**

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ ఇంచార్జీ క్రాంతి నాయుడు పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో అనేక ఉద్యమాలు చేపట్టిన ఫలితంగానే ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు నెలకొన్నాయని, పత్తికొండలో రోడ్ల విస్తరణ పనులు, ఏరియాసుపత్రి నిర్మాణం, పంటల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు.




# శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని క్రాంతినగర్‌లో ఉన్న శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (కె శాట్)లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానాల్లో నిలిచారు. 9వ తరగతి విద్యార్థి డి. పవన్ కుమార్ రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్, అలాగే 6వ తరగతి విద్యార్థి ఎన్. కార్తిక్ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించారు. విద్యార్థుల ఈవిజయాన్ని పురస్కరించుకునిపాఠశాల చైర్మన్ సుధాకర్ విద్యార్థులను అభినందిస్తూ, మెమెంటోలు, మెడల్స్, అలాగే ప్రతి విద్యార్థికి రూ.2000 నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఈ విజయానికి ఐ ఐ టి ఫ్యాకల్టీ అందించిన మార్గదర్శకత ముఖ్య భూమిక పోషించిందని, టీచర్ల కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ఘనత విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని అందించనుందని, భవిష్యత్తులో ఇలాంటి విజయం మరింత మంది విద్యార్థులు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# హాల్ టికెట్‌ల కోసం విద్యార్థుల నుండి అక్రమ వసూళ్ళు




**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** హాల్‌టికెట్ల కోసమని పదవ తరగతి విద్యార్థుల నుండి రూ.300ల చొప్పున అక్రమ వసూళ్ళకు పాల్పడిన కృష్ణగిరి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.సోమన్న అన్నారు. కృష్ణగిరి మోడల్ స్కూల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఇలాగే కొనసాగితే..డిఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు అశోక్,అభి,ఖాదర్,ఇంకా పలువురు పాల్గొన్నారు.

# కటారుకొండలో వృద్ధ మహిళ అదృశ్యం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కటారుకొండ గ్రామానికి చెందిన 70 సం,,ల వృద్ధ మహిళ షేక్.అమీరాబీ ఫిబ్రవరి 1న అదృశ్యమైనట్లు కృష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున తెలిపారు. డోన్‌లోని తన సోదరుని ఇంటికి వెళ్లి మళ్లీ తిరిగి వస్తానని రాకపోవడంతో గాలింపు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు వృద్ధురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 60 సం,,ల వయస్సు ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఏప్రిల్ నెల 3వ తేది నుండి నంద్యాల జిల్లాలో జరుగు 10 వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనములో 60 సంవత్సరముల వయస్సు కలిగిన ఉపాధ్యాయులకు అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని జిల్లా విద్యా శాఖ అధికారి జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడీఎస్సీ-1998, డీ ఎస్సీ 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులకు 2024 వేసవి సెలవుల్లో జరిగిన5 రోజుల శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులకు వేతనము చెల్లించడానికితగిన ఉత్తర్వులు ఇవ్వవలసిందిగా కోరారు డీఎస్సీ-1998, డీఎస్సీ2008 ఎంటిఎస్ ఉపాధ్యాయుల పదవీవిరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని అలాగే వీరి సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రవేశం కోసం ఆన్లైన్ ధరఖాస్తుల స్వీకరణ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కేజీబీవీ పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరం కు గాను 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు అలాగే 7,8,9,10,12 తరగతుల లోమిగిలిన సీట్ల కోసం కూడా ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలనిఎంఈవో నీలకంఠ కోరారు. ఈ ధరఖాస్తులను ఈనెల 22 నుంచి ఏప్రిల్ 11 వ తేది వరకు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. అనాథలు, బడిబయ ట ఉన్న పిల్లలు, డ్రాపౌట్, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వార వచ్చిన దరఖాస్తులు మాత్రమే పరిశీలించబడతామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏమైన సమస్యలు అందేహాలకు 7075159996, 7075039990 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



విద్యార్థినీలకు మజ్జిగను పంపిణీ చేస్తున్న పోలీసు సిబ్బంది

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** వెల్దుర్తి మండల ఎస్సై అశోక్ సహకారంతో పదవ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలీసు సిబ్బంది మజ్జిగను పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందని, ఎస్సై అశోక్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య



# సాంకేతిక పరిజ్ఞానంతో త్వరగా కేసులు ముగించాలి

**– నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన కేసులు ముగించి చార్జిషీట్ కోర్టుకు దాకలు చేయాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పోలీసులకు సూచించారు. బుధవారం ఆయన నంద్యాల తాలూకా యుపిఎస్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం రికార్డులు, లాకప్ గదులు, సిసి కెమెరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఎస్పీ వెంట నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావలి, తదితరులు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

## సెల్ఫీ కోసం వెళ్లి యువకుడు మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై కేశవ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కృష్ణా నదిలో సరదాగా నడుచుకుంటూ వెళ్తూ సంఘమేశ్వరుడు గుడిని సెల్ఫీ తీసుకోబోయిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై కేశవ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జూపాడుబంగ్లా మండలం మండ్లెం గ్రామానికి చెందిన మద్దిలేటి కుమారుడు సందీప్ కుమార్ (23) మరో స్నేహితునితో కలిసి సంఘమేశ్వరం వద్దకు వెళ్లాడు. ప్రస్తుతం సంఘమేశ్వరాలయం సగం వరకు నీటిలో ఉండటంతో నడుచుకుంటూ వెళ్లాలని అనుకున్నారు. కొద్ది దూరం వెళ్లిన తరువాత ఆలయానికి సమీపంలో లోతు ఎక్కువగా ఉండటంతో సెల్ఫీ తీసుకునేందుకు సందీప్ కుమార్ కొంచెం ముందుకు వెళ్లాడు. దీంతో నదిలో మునిగిపోయాడు. పక్కన ఉన్న అతని స్నేహితుడు కేకలు వేయడంతో జాలర్లు పుట్టిల ద్వారా వచ్చి కృష్ణా నదిలో గాలింపు చర్యలు చేపట్టి బయటకి తీశారు. అప్పటికే ఆ యువకుడు మృతి చెందడంతో విషాధ ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. ఎస్సై కేశవ సిబ్బందితో అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఘనంగా శ్రీ సుయతీంద్రతీర్థుల మధ్యారాధన

- సుయతీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో పూర్వ పీఠాధిపతి సుయతీంద్రతీర్థుల మధ్యారాధన వైభవంగా జరిగింది. సుయతీంద్రతీర్థ స్వామి బృందావనానికి నిర్మల విసర్జన సేవ, సుప్రభాత సేవలు, పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బృందావనానికి ప్రత్యేక పూలతో అలంకరించి మహామంగళహారతులు చేశారు. శ్రీ సుయతీంద్రతీర్థ చిత్రపటాన్ని రథోత్సవంలో నిర్వహించి పూజలు నిర్వహించి అశేష జనవాహిని మధ్య మంగళవాయిద్యాలు, మంత్రోశ్చరణలతో మఠం ప్రాంగణం చుట్టు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మఠం ఎఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఐపి నరసింహామూర్తి, వ్యాసరాజాచార్ , అనంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

# పంటలకు సాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు

**– టీడీపీ యువనేత భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి**



కె.సి.కెనాల్ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న జగత్ విఖ్యాత్ రెడ్డి

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** రబీలో సాగు చేసిన పంటలకు సాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడులో గల కె.సి.కెనాల్ నుండి 16 లాక్ వరకు కాల్వ వెంట రైతులతోపాటు తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కె.సి.కెనాల్‌కు నీరు తక్కువగా ఉన్నందు వలన తెలుగు గంగ నుండి నీరు ఇవ్వాలని అలాగే వెలుగోడు నుంచి రైతులకు నీరు ఇవ్వాలని అధికారులకు వివరించడం జరిగింది. అలాగే 16 బ్లాక్ నుండి అయ్యలూరు మెట్ట వద్దకు వచ్చి అక్కడ కె.సి.కెనాల్‌ను పరిశీలించి అక్కడి నుండి వెలుగోడు రిజర్వాయర్ వద్దకు వెళ్లి అక్కడి నీటి ప్రవాహాన్ని పరిశీలించడం జరిగింది. అసెంబ్లీలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కె.సి.కెనాల్ సాగునీటి కొరకు అసెంబ్లీ సమావేశంలో మాట్లాడి ముచ్చుమర్రి నుండి కె.సి.కెనాల్‌కు నీరు ఎలా ఇవ్వాలని ఎలా తెచ్చుకున్నామో అలాగే సంతజూటూరు తెలుగు గంగ కాల్వ నుండి 16వ లాక్ వరకు కె.సి.కెనాల్‌కు నీరు ఇవ్వాలని అధికారులను అడగడం జరిగిందని ఆయన తెలిపారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందాలని చివరి 27వ లాక్ వరకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని కచ్చితంగా ప్రతి ఒక రైతుకు నీరు అందేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాజకీయాలకు సంబంధం లేకుండా ముందుకు వెళతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్ళి యువకుడు మృతి



ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ : కుందూనదిలో ఈతకు వెళ్ళి ఆళ్ళగడ్డ పట్టణానికి చెందిన కొత్తపల్లె అశ్రాఫ్ (18)అనే యువకుడు మృతి చెందినట్లు ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మృతుడి తండ్రి మహమ్మద్ ఆలీ మండలంలోని నర్సిపల్లి గ్రామానికి రంజాన్ ప్రార్థనలు చేయించే నిమిత్తం నర్సిపల్లి గ్రామానికి తన కుమారుడుతో కలిసి వచ్చారు. ప్రార్థనల అనంతరం గ్రామ సమీపంలో ఉన్న కుందూనదికి గ్రామస్థులతో పాటు అశ్రాఫ్ ఈతకు వెళ్ళాడు. అయితే నదిలో లోతు ఉన్న ప్రాంతానికి వెళ్ళడంతో బయటకు రాలేక నీటిలో మునిగి మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు. మహమ్మద్ ఆలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేయాలి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పేదల కొరకు ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాన్ని లబ్ధిదారులకు తక్షణమే అందచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నగర శివారులో నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాన్ని పరిశీలించి అక్కడ నివాసముంటున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె రామకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు 2017లో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో టిడ్కో పేరుతో నాణ్యతతో కూడిన గృహాలు నిర్మించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో లబ్దిదారులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చి టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించాలని త్వరలోనే టిడ్కో గృహాల లబ్దిదారులతో రాష్ట్రవ్యాప్తంగా ఒక సదస్సు నిర్వహిస్తామన్నారు. టిడ్కో లబ్దిదారులకు పంపిణీ చేసేంతవరకు



పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం టిడ్కో అధికారి రవికుమార్ గుప్తతో మాట్లాడి టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,సహాయ కార్యదర్శి మునెప్ప, సీనియర్ నాయకులు జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు మహేష్,శ్రీనివా సరావు,సభ్యులు బీసన్న, నల్లన్న,అన్వర్, సోమన్న, నాగరాజు, కుమార్ ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవరలో మాజీ ఎమ్మెల్యే కాటసాని

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాల గ్రామంలో వైసిపి నాయకుల ఆహ్వానం మేరకు పెద్దమ్మ తల్లి దేవరలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు,పాణ్యం, గడివేముల మండ లాల నాయకులు,జడ్‌పిటిసిలు, ఎంపిపిలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

